


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం,
ఫిబ్రవరి 21, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-



## కృష్ణా జలాలపై సర్కార్ మొద్దునిద్ర

::: హరీశ్‌రావు

2

కేంద్ర విశ్వవిద్యాలయాల్లో

## పూర్తిస్థాయి వీసీలను నియమిస్తాం

ఎంపీ చామలకు వెల్లడించిన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్



2

## ఎవరేం చేశారో చర్చకు సిద్ధమా?

గ్రామాలు, మండలాలు జిల్లాల వారీగా చర్చిద్దామా?

సీఎం రేవంత్‌రెడ్డికి కేంద్ర మంత్రి బండి సంజయ్ సవాల్

ప్రభుత్వంపై ఎమ్మెల్యేలు అసంతృప్తితో ఉన్నారని వెల్లడి



2



# పకడ్బందీ వ్యూహాలతో పనిచేయాలి

ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యం కావాలి

50 మంది ఓటర్లకు ఒక ఇన్‌చార్జిని పెట్టండి

ఓటర్లు పోలింగ్ బూత్‌కు వెళ్లేలా చూడాలి

కాంగ్రెస్ నేతలతో సమావేశంలో సీఎం రేవంత్

హైదరాబాద్: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పకడ్బందీ వ్యూహాలకు పదును పెడుతోంది. పార్టీ నేతలు, కేడర్‌ను సిద్ధం చేస్తోంది. కరీంనగర్- ఆదిలాబాద్- నిజామాబాద్-మెదక్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గం ఎన్నికలపై వరుసగా రెండోరోజు గురువారం కాంగ్రెస్ పార్టీ జూమ్ సమావేశం నిర్వహించింది. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ నేతృత్వంలో జరిగిన ఈ భేటీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఎన్నికల్లో గెలుపు కోసం పకడ్బందీగా ప్రచార వ్యూహం రూపొందించుకోవాలని, ప్రతి 50 మంది ఓటర్లకు ఒక ఇన్‌చార్జిని నియమించాలని సూచించారు. యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు గ్రామ స్థాయి నుంచి వ్యూహాలు రచించాలని, ఓటర్లకు మంచి అభిప్రాయం ఉన్నప్పటికీ వారిని పోలింగ్ బూత్‌కు తీసుకెళ్లి ఓటు వేయించేలా బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పనులకు విస్తృతంగా ప్రచారం చేయాలని, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జ్‌లు పూర్తి స్థాయిలో వ్యూహాత్మకంగా పని చేయాలని కోరారు. మొదటి, రెండో ప్రాధాన్యత ఓట్లను కూడా సీరియస్‌గా తీసుకోవాలని, ఎలిమినేషన్ ప్రక్రియలో ప్రతి ఓటు చాలా కీలకమైందని సీఎం చెప్పారు. ఓటర్ మ్యాపింగ్ చేయడం, ఓటర్లను ప్రత్యేకంగా కలవడం లాంటి అంశాలు చాలా ముఖ్యమైనవని, ఎక్కడా నిర్లక్ష్యం ఉండకూడదని చెప్పారు. గాంధీభవన్‌లో కంట్రోల్ రూమ్ పెట్టి నిరంతరం

(మిగతా 2వ పేజీలో)

మిర్చి ధర పతనంపై కేంద్రంతో మాట్లాడా...

# ఆందోళన వద్దు: చంద్రబాబు

రైతులను ఆదుకుంటామన్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి


అంతర్జాతీయంగా డిమాండ్ తగ్గడంతోనే మిర్చి ధర పతనమైందన్న చంద్రబాబు

పోలవరం పురోగతి, కేంద్రసాయంపై జలశక్తి మంత్రితో చర్చించినట్లు వెల్లడి

పోలవరం నీళ్లు బనకచర్లకు తీసుకెళ్లేందుకు కేంద్ర సాయం కోరామన్న ముఖ్యమంత్రి

వృథాగా సముద్రంలోకి పోయే నీటినే ఏపీ ఉపయోగించుకుంటోందని స్పష్టీకరణ

ఢిల్లీలో మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



మిర్చి రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ధరలు తగ్గడంపై కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడానని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి ధరలు భారీగా పడిపోయాయన్నారు. గతంలో అంతర్జాతీయ మార్కెట్ బాగుండటంతో రైతులకు మంచి ధర వచ్చిందన్నారు. ప్రస్తుతం అంతర్జాతీయంగా డిమాండ్ తగ్గడంతో ధరలు పడిపోయాయని, మిర్చి రైతుల సమస్యలను కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ దృష్టికి తీసుకెళ్లానని ఆయన అన్నారు. కేంద్రమంత్రి పర్యటనలో ఉన్నందున వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతుల సమస్యలను వివరించినట్లు తెలిపారు. శుక్రవారం అధికారులతో కేంద్రమంత్రి సమీక్ష నిర్వహిస్తారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. మిర్చి ధర పతనంపై సీఎం చంద్రబాబు కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో సమావేశమయ్యారు. ఈ యేడాది

(మిగతా 2వ పేజీలో)

## విద్య.. కేంద్ర గుత్తాధిపత్యం కాదు

ఢిల్లీ నుంచి రిమోట్ కంట్రోల్‌తో నడపలేరు

రాష్ట్రాల హక్కులు హరించేలా యూజీసీ మార్గదర్శకాలు

తిరువనంతపురం విద్యా సమ్మేళనంలో భట్టి విక్రమార్క




హైదరాబాద్: భారత రాజ్యాంగంలో విద్య ఉమ్మడి జాబితాలో ఉందని, దానిపై కేంద్ర ప్రభుత్వ గుత్తాధిపత్యం పనికిరాదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. విద్యపై కేంద్రానికి గుత్తాధిపత్యం కట్టబెట్టేందుకే యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) కొత్త మార్గదర్శకాలను తీసుకొచ్చిందని ఆరోపించారు. రాష్ట్రాలు తమ సొంత విద్యావిధానాన్ని రూపొందించుకోవడానికి అధికారం ఉండాలని అభిప్రాయపడ్డారు. విద్యా వ్యవస్థను ఢిల్లీ నుంచి రిమోట్ కంట్రోల్ ద్వారా నడపలేరని తేల్చి చెప్పారు. కేరళ ప్రభుత్వం తిరువనంతపురంలో గురువారం నిర్వహించిన జాతీయ ఉన్నత విద్యా సమ్మేళనంలో భట్టి మాట్లాడారు. 'యూజీసీ నిబంధనలు మీరు బిల్లు చెల్లించాలి కానీ

(మిగతా 2వ పేజీలో)



## ఆధారాల్లేకుండానే కేసులు నమోదు

ఎఫ్ఐఆర్‌లను కొట్టివేయాలంటూ హైకోర్టును ఆశ్రయించిన కేటీఆర్

## బీఆర్ఎస్ పాలనలోనే 'కృష్ణా'లో అన్యాయం: ఉత్తమ్



## ఢిల్లీ సీఎంగా రేఖా గుప్తా ప్రమాణం

రాంలీలా మైదానంలో ఘనంగా కార్యక్రమం

మంత్రులుగా మరో ఆరుగురి ప్రమాణస్వీకారం





న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: ఢిల్లీ 9వ ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా ప్రమాణస్వీకారం చేశారు. గురువారం రాంలీలా మైదానంలో అట్టహాసంగా ఈ కార్యక్రమం జరిగింది. లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ఆమెతో ప్రమాణం చేయించారు. మంత్రులుగా పర్వేశ్ వర్మ, కపిల్ మిశ్రా, మన్‌జీందర్ సింగ్ సిర్సా, ఆశిష్ సూద్, రవిందర్ ఇంద్రాజ్ సింగ్, పంకజ్ సింగ్ సైతం ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, పలువురు కేంద్రమంత్రులు, ఎన్డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, భారీగా బీజేపీ నేతలు, కార్యకర్తలు హాజరయ్యారు. అనంతరం సచివాలయంలో రేఖా గుప్తా సీఎంగా బాధ్యతలు స్వీకరించారు. సాయంత్రం మొదటి మంత్రివర్గ సమావేశం జరిగింది. ఆయుష్మాన్ భారత్ పథకాన్ని అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న 14 కాగ్ రిపోర్టులను అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని ఇందులో నిర్ణయం తీసుకున్నారు. కాగా, కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు పూర్తయ్యింది. ఆర్థిక, రెవెన్యూ శాఖలను సీఎం రేఖా గుప్తా తన వద్ద ఉంచుకున్నారు.

### వచ్చే నెల నుంచే మహిళలకు 2,500

వికసిత్ ఢిల్లీ కోసం ఒక్క రోజు కూడా వృథా చేయకుండా తన ప్రభుత్వం పని చేస్తుందని సీఎం రేఖా గుప్తా చెప్పారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని, మార్చి 8న మహిళా దినోత్సవం నుంచి మహిళలకు నెలకు రూ.2,500 ఇచ్చే పథకాన్ని ప్రారంభిస్తామని ప్రకటించారు. గత పదేండ్లలో ఢిల్లీ ప్రజల సొమ్ముకు గత ఆప్ ప్రభుత్వాన్ని జవాబుదారీగా మారుస్తామని తెలిపారు.

### నాటి బహిష్కృత నేతే.. నేటి ఢిల్లీ స్పీకర్

ఆప్ హయాంలో విపక్ష నేతగా వ్యవహరించి అసెంబ్లీ నుంచి బహిష్కరణ, మార్షల్స్ చేతిలో గెంటివేతకు గురైన మాజీ ప్రతిపక్ష నేత విజేందర్ గుప్తా ఇప్పుడు ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్ కానున్నారు. 2015, 2016ల్లో ఆయనను మార్షల్స్ సభ నుంచి ఈడ్చుకెళ్లినంత పనిచేశారు. ఆయనను అసెంబ్లీ నుంచి స్పీకర్ బహిష్కరించడంతో మార్షల్స్ బలవంతంగా బయటకు లాక్కెళ్లారు.

# సౌమ్యుడు.. సేవాతత్పరుడు కన్నా నేలకు కొండంత అండగా అనేక సేవా కార్యక్రమాలు

## ఎవరి వద్ద రూపాయి ఆశించకుండా నిస్వార్థంతో నిరంతరం ప్రజాక్షేత్రంలో యువనేత.!

## భువనగిరి మండలంలో తలలో నాలుకలా ఉండే డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ పై వార్త మిర్రర్ ప్రతినిధి ప్రత్యేక కథనం



**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్ పూర్ వారికి చెందిన యువ నేత, సామాజికవేత్త (ఆర్ ఎస్ కె) ఫౌండేషన్ అధినేత, బిఆర్ఎస్ జిల్లా నాయకులు, త్రి లింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, గ్రామ ప్రజల చైతన్యం కోసం, గ్రామ అభివృద్ధి కోసం, గ్రామ ప్రజలకు ఏ ఆపద వచ్చిన నేనున్నాను అంటూ ధైర్యం ఇస్తూ ముందుకు సాగుతున్న యువ నేత డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ 2024-25 సేవలు**

గ్రామ ప్రజలు వార్త పత్రికలు చదవడం వల్ల వర్తమాన ప్రపంచ స్థితిగతులు, ఆరోగ్య, ఆర్థిక, విద్య వాణిజ్య విషయాలు తెలుసుకోగలుగుతారని, ప్రతి ఇంటికి వార్త పత్రికలను అందిస్తూ. విద్యావేత్త అయ్యాడు.

**గ్రామంలో కంటిచూపు సమస్యలతో బాధపడుతున్న గ్రామ ప్రజలకు నేను అండగా ఉంటానంటూ, ఉచిత కంటి వైద్య శిబిరాన్ని గ్రామంలో ఏర్పాటు చేసి వృద్ధులకు అండగా నిలిచాడు..**

సంక్రాంతి పండుగనాడు తెలంగాణ సంస్కృతి ని ప్రతిబింబించేలా మహిళలుకు సాంప్రదాయ ముగ్గుల పోటీలు నిర్వహించి, పాల్గొన్న ప్రతి మహిళకు చీరలు అందించి మహిళలకు అన్నగా నిలిచాడు

**గ్రామ పరిశుభ్రతే లక్ష్యంగా తన గ్రామంలో పరిశుభ్రతకు పెద్దపీఠ వేయాలని, గ్రామ ప్రజల ఆరోగ్యమే ముఖ్యమని గ్రామంలోని ప్రతి ఇంటికి, తడి చెత్త -పొడి చెత్త డబ్బాలను ఇంటింటికి అందించి ప్రకృతి ప్రేమికుడు అయ్యాడు**



గ్రామంలో ఉన్న దేవాలయాలు మసీదులు ఇతర గ్రామాల ప్రజలను ఆకట్టుకునేలా, గ్రామ ప్రజలు భక్తి భావనతో సంస్కృతి సాంప్రదాయాలతో మెలగాలని ఆలయాల, మసీదుల మౌలిక వసతులను కల్పిస్తూ, ఆలయాలు, మసీదులకు భద్రత అవసరమని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, గ్రామ కూడలిలలో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేసి, గ్రామానికి రక్షకుడిగా వెలుగై నిలిచాడు

**తన అభిమాన నాయకుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా పర్యావరణ పరిరక్షణకై, ప్లాస్టిక్ వాడకం ప్రమాదకరమని, గ్రామ మహిళలకు అవగాహన కల్పించి, ప్రతి ఇంటికి జ్యూట్ బ్యాగులను అందించి మహిళల ఆదరణ పొందాడు**



గ్రామంలోని ఏ నిరుపేద కుటుంబంలో ప్రమాదవశాత్తు, వృద్ధాప్యంతో మరణించిన ఆ కుటుంబాలకు తక్షణ సహాయం కింద 5000/వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి ఆ గ్రామ ప్రజలకు ఆపద్బాంధవుడు అయ్యాడు

**రోడ్డు ప్రమాదాల బాధితులకు అధిక సహాయం అందిస్తూ, ప్రమాదాల నివారణకు అనంతరం,-తాజ్ పూర్ బిటి రోడ్డుపై 50 వేల ఖర్చుతో ప్లాస్టిక్ రోడ్డు మేకింగ్ పెయింటింగ్ (దిక్చూచి)ఏర్పాటు చేసి ప్రజలకు ఆపద్బాంధవుడు అయ్యాడు**

విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలని, తాజ్ పూర్ నుంచి అనంతరం కాలినడకల వెళ్లే విద్యార్థులకు సైకిళ్లు ఇప్పిస్తూ.. గురుకులాల పాఠశాలలకు సీలింగ్ ఫ్యాన్లు అందజేస్తూ, తన పుట్టినరోజు సందర్భంగా ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల స్టడీ మెటీరియల్స్ అందిస్తూ, పాఠశాల మౌలిక వసతులు కల్పిస్తూ విద్యార్థుల దృష్టిలో విద్యా దాతగా నిలిచాడు..

**గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా నైపుణ్యం తీసేందుకు యువతని ప్రోత్సహిస్తూ క్రీడలు నిర్వహిస్తే, క్రీడ సామాగ్రిని అందిస్తూ, క్రీడా దుస్తులను ఇప్పిస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ క్రీడలకు స్ఫూర్తినిస్తున్న నాయకుడిగా నిలిచాడు**

నిరంతర ప్రక్రియగా తన ఉన్నదాంట్లో కొంత ప్రజలకు కేటాయిస్తూ, సహాయ సహకారాలు అందిస్తున్న, యువనేత, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ కు స్వర్ణ నంది అవార్డు, గౌరవ డాక్టరేట్, పొందిన యువ నేత సేవలను గుర్తించి, మరెన్నో ఉత్తమ అవార్డులు అందాలని మనసారా కోరుకుంటూ........

**వార్త మిర్రర్ యాదాద్రి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్**





## పేకాట శిబిరం పై పోలీస్ దాడి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 20 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఆలూరు గ్రామ శివారులోని సురతాని మధు గొర్ల షెడ్డు నందు గురువారం సాయంత్రం పేకాట శిబిరం పై రైడ్ చేయగా ఏడుగురు వ్యక్తులు 1. గాజర్ల రవి, గ్రామం సింగారావుపేట్ 2.కుందారపు రవీందర్ గ్రామం జగిత్యాల 3.యాచమనేని మొగిలి గ్రామం. రాయికల్ 4. చేని రవీందర్, గ్రామం మెట్పల్లి, 5.మ్యాక వినోద్, గ్రామం ఉప్పర మల్యాల 6.కొండపల్లి భాస్కరరావు, గ్రామం ఆలూరు, 7.గోల్కొండ సాగర్ గ్రామం డబ్బు తిమ్మయ్య పల్లి మూడు పత్తాలు ఆట ఆడుతుండగా వారిని పట్టుకుని వారి వద్ద గల 39, 570/-రు, 3 మొబైల్ ఫోన్స్, ఒక కార్‌సీజ్ చేయడమైనదని రాయికల్ ఎస్ఐ సుధీర్‌రావు తెలిపారు.

## ఎవరేం చేశారో చర్చకు సిద్ధమా?

### గ్రామాలు, మండలాలు జిల్లాల వారీగా చర్చిద్దామా?

### సీఎం రేవంత్‌రెడ్డికి కేంద్ర మంత్రి బండి సంజయ్ సవాల్

### ప్రభుత్వంపై ఎమ్మెల్యేలు అసంతృప్తితో ఉన్నారని వెల్లడి

హైదరాబాద్: తెలంగాణలోని గ్రామాలు, మండలాలు, జిల్లాల వారీగా కేంద్ర ప్రభుత్వం ఏమి చేసిందో, రాష్ట్ర ప్రభుత్వం ఏమి చేసిందో చర్చకు సిద్ధమా అని సీఎం రేవంత్‌రెడ్డికి కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సవాల్ విసిరారు. తెలంగాణకు కేంద్రం ఏమిచ్చిందో? ఎవరు అన్యాయం చేశారో బహిరంగ చర్చకు తాను సిద్ధమని ప్రకటించారు. 2025-26 కేంద్ర బడ్జెట్‌లో పన్నులు, పథకాల రూపంలో తెలంగాణకు రూ.1.08 లక్షల కోట్లు కేటాయించినట్టు చెప్పారు. కేంద్రబడ్జెట్‌లో రాష్ట్రానికి చేసిన కేటాయింపులపై సంజయ్ గురువారం ఓ హెూటల్లో మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువకాలం ఉండబోదని చెబుతున్నారు కదా దానికి ఆధారాలున్నాయా అన్న ప్రశ్నకు సంజయ్ సమాధానమిస్తూ.. 'కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎప్పుడైనా ఏమైనా జరగొచ్చు. టాప్-5 మంత్రులు తప్ప రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై పలువురు ఎమ్మెల్యేలు అసంతృప్తితో ఉన్నారు. 6 గ్యారంటీలు అమలు చేయడం లేదు కాబట్టి తాము ప్రజల్లో తిరగలేకపోతున్నామంటూ రహస్య సమావేశాలు నిర్వహిస్తున్నారు. మేము మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం అయిదేళ్లు ఉండాలని కోరుకుంటున్నాం'అని చెప్పారు. మళ్లీ తాము అధికారంలోకి వస్తామని కేసీఆర్ చెబుతున్నారు కదా దానిపై ఏమంటారన్న ప్రశ్నకు... 'బీఆర్ఎస్‌కు ఎమ్మెల్సీ అభ్యర్థులే కరువయ్యారు... ఇక ఆ పార్టీ యాడుంది? బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ చీకటి మిత్రులు. బీఆర్ఎస్ నేతలు ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్‌తో రాజీ కుదుర్చుకున్నది నిజం కాదా? మాపై కేసులు పెట్టొద్దు... కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి బీజేపీని అడ్డుకుందామని కేసీఆర్ ప్రతిపాదించారు. కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉండేందుకే అభ్యర్థులను నిలబెట్టకుండా కేసీఆర్ లోపాయికారీ ఒప్పందం చేసుకున్నారు'అని సంజయ్ బదులిచ్చారు. భూపాలపల్లి రాజలింగమూర్తి హత్యపై విచారణ జరిపి నిజాయితీ నిరూపించుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

## కాప్రా శ్రీనగర్ కాలనీకి విముక్తి

- కొత్త పైపు లైన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు
- కదలి వచ్చిన కార్పోరేటర్,వాటర్ వర్క్స్ అధికారులు





కాప్రా,వార్త మిర్రర్,ఫిబ్రవరి 19:మురికి కోపంగా మారిన కాప్రా శ్రీనగర్ కాలనీ,పేరుకు శ్రీనగర్ - వసతులు అధ్వాన్నం, సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న పట్టించుకునే నాథుడేడి, రోడ్లపై ఏరులై పారుతున్న మురికి నీరు, నిద్రావస్థలో అధికార యంత్రాంగం అనే శీర్షికతో బుధవారం ప్రచరితమైన కథనంతో స్థానిక కార్పొరేటర్ స్వర్ణరాజు శివమణి,వాటర్ వర్క్స్ అధికారులు కదిలి వచ్చి కాలనీలో పర్యటించి శాశ్వత పరిష్కారానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారు.సాధ్యమైనంత త్వరగా పైపులైన్ మార్చాలని కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి ఆదేశించారు.కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులతో కార్పొరేటర్ శ్రీనగర్ కాలనీలో రోడ్లను పరిశీలించారు.మురికి నీటితో నిండిపోయిన కాలనీలో అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి.మురికి నీటిలోనే రాకపోకలు సాగించాల్సిన దుస్థితిని కార్పొరేటర్ స్వయంగా కాలనీలో అనుభవించారు.సంబంధిత అధికారులను పిలిపించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. పై కాలనీలో నుంచి వస్తున్న మురికి నీటిని దృష్టిలో పెట్టుకొని పైప్లైన్లను మార్చాలని,వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత వాటర్ వర్క్స్ అధికారులను ఆదేశించారు.రోడ్లకు పై పొంగిపొర్లుతున్న మురికి నీటిని వెంటనే తొలగించి కాలనీవాసులకు విముక్తి కల్పించారు. కాలనీలో సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన కార్పొరేటర్ స్వర్ణ రాజ్ శివమణికి కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ ఏఈఈ రోహిత్,సంక్షేమ సంఘం ప్రతినిధులు, స్థానిక నాయకులు రాగి సుమంత్ రెడ్డి,రవీందర్, సత్యనారాయణ రెడ్డి,భాస్కర్,జ్ఞానేశ్వర్,హేమంత్ రెడ్డి, సూర్యనారాయణ,రాజశేఖర్,వెంకట్,రఫిక్,శ్రీనివాస్,శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 24న రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల నిరసన

## టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు

## సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్

కాప్రా,వార్త మిర్రర్,ఫిబ్రవరి 20:జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 24న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్ల వద్ద జర్నలిస్టులు నిరసన తెలియజేస్తూ కలెక్టర్లకు వినతి పత్రాలు సమర్పించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్ణయించింది. జర్నలిస్టులంతా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర కార్యవర్గం పిలుపునిచ్చింది. హైదరాబాద్ లో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన జరిగింది. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య గత కార్యకలాపాలు, భవిష్యత్ కార్యాచరణ పై నివేదిక సమర్పించారు.ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలకు చెందిన ఫెడరేషన్ ఆఫీస్ బేరర్లు,కార్యవర్గ సభ్యులు ఆయా అంశాలపై దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలతో పాటు తక్షణం పరిష్కరించాల్సిన పలు అంశాలపై పై సమావేశంలో చర్చించి తీర్మానాలు చేశారు. సమావేశం ఆమోదించిన తీర్మానాలను ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య గురువారం మీడియాకు విడుదల చేశారు.జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు,అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు,పెన్షన్ స్కీం,దాడుల నివారణకు ప్రత్యేక కమిటీల ఏర్పాటు,చిన్న,మధ్య తరహా పత్రికలకు ప్రభుత్వ గుర్తింపు,జర్నలిస్టుల ప్రత్యేక రక్షణ చట్టం తదితర డిమాండ్ల పరిష్కారాని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని సమావేశం డిమాండ్ చేస్తూ తీర్మానించిందని తెలిపారు.గత ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో తీవ్ర నిర్లక్ష్యం చేసిందని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా ఇంత వరకు ఏ ఒక్క సమస్యనూ పరిష్కరించలేదని అన్నారు.జర్నలిస్టులకు కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు ఇవ్వకుండా జీవో 239 సమీక్ష, సవరణ కమిటీ పేరుతో కాలయాపన చేస్తున్నదనీ,దీని వల్ల జర్నలిస్టులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తాము అధికారంలోకి రాగానే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలిస్తామని గత ఎన్నికల్లో హామీ ఇచ్చిన ప్రభుత్వం ఇప్పుడు సుప్రీంకోర్టు తీర్పును సాకుగా



చూపి జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నదని వాఖ్యానించారు.జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడానికి కొత్త ప్రభుత్వానికి ఏడాదిగా సమయం ఉన్నా, ఇంత వరకు పరిష్కరించ లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 25 నుంచి సభ్యత్వ నమోదు....రాష్ట్రవ్యాప్తంగా ఈనెల ఫిబ్రవరి 25 నుంచి మార్చి 25వ తేదీ వరకు నెల రోజుల పాటు ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టాలని సమావేశం తీర్మాణం చేసింది.అన్ని జిల్లాల్లో సభ్యత్వ నమోదు జరుగుతుందని, జర్నలిస్టులంతా ఐక్యత, హక్కుల సాధన కోసం ఫెడరేషన్ లో సభ్యులుగా చేరి భవిష్యత్తు కార్యాచరణలో భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు.సభ్యత్వ నమోదు ప్రక్రియ పూర్తయిన తర్వాత అన్ని జిల్లాల ఫెడరేషన్ మహాసభలు నిర్వహించాలని,మార్చి 29న రాష్ట్రస్థాయి విస్తృత సమావేశం జరపాలని సమావేశం నిర్ణయించినట్లు వారు తెలిపారు.సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం,పిల్లి రాంచందర్,బండి విజయ్ కుమార్, గుడిగ రఘు,కొప్పు నిరంజన్, విజయానంద్,కోశాధికారి రాచమల్ల వెంకటేశ్వర్లు, కార్యదర్శులు సలీమా,తన్నీరు శ్రీనివాస్,కర్రా అనిల్ రెడ్డి, ఈ.చంద్రశేఖర్,జగదీష్,రాజశేఖర్,మానిక్ ప్రభు,నవీన్,కార్యవర్గ సభ్యులు మణి మాల ,కె. పాండురంగారావు,నాయిని శ్రీనివాస రావు,పి.నాగవాణి, పరిపూర్ణం, జి. హరి ప్రసాద్, రమేష్,మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# పీడిత ప్రజల కోసం పనిచేసిన ఎన్ ఎస్ ఆర్ ఆశయాలను సాధించాలి

## వర్ధంతి సభలో జూలకంటి

మిర్యాలగూడ, ఫిబ్రవరి 20:-( వార్త మిర్రర్)తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, మాజీ ఎమ్మెల్యే నంద్యాల శ్రీనివాస్ రెడ్డి (ఎన్ ఎస్ ఆర్) ఆశయాలను సాదించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు. గురువారం స్థానిక సీపీఎం కార్యాలయంలో ఎన్ ఎస్ ఆర్ 6 వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ ఎస్ ఆర్ అంటే ఒక వ్యక్తి కాదని ఆయన ఒక శక్తి అని కొనియాడారు. నిత్యం పీడిత ప్రజల కోసం పనిచేశారని, సంపన్న వర్గంలో పుట్టి పేద ప్రజల కోసం ఉద్యమాలు చేసారని గుర్తు చేశారు. ఆయన చేసిన త్యాగాలు, ఉద్యమాలు మరవలేదని, ఆయన చూపిన మార్గంలో ఉద్యమాలు చేసి ప్రజలను చైతన్య వంతులను చేయాలన్నారు. దేశానికి కమ్యూనిస్టులు అవసరమని, ప్రతి ఒక్కరికి కూడు, గూడు, ఉపాధి, విద్య, వైద్యం ఉచితంగా అందిచాలన్నారు. పాలకుల విధానాలతో ప్రజలు విసిగిపోయినారని త్వరలోనే తిరుగుబాటు వచ్చి ప్రజా పోరాటాలు జరుగుతాయన్నారు. ఎన్ ఎస్ ఆర్ ఆశయాలకు అనుగుణంగా కార్యకర్తలు పని చేయాలని,




ప్రజా సమస్యలపై ప్రజా ఉద్యమాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు రవి నాయక్, పోలేబొయిన వరలక్ష్మి, వినోద్ నాయక్, సీనియర్ నాయకురాలు గాదె పద్మ, టూ టౌన్ కార్యదర్శి భవాండ్ల పాండు, సి ఐ టియు నాయకులు తిరుపతి రామ్మూర్తి, కోటిరెడ్డి, ఊర్మిల, అరుణ, గోవర్దనా, లక్ష్మీ నారాయణ, రాంచంద్రు, మట్టా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా

# ఈ నెల 28న మండల తహశీల్దార్ ఆఫీసుల ముందు ధర్నాలు

## ఎస్సి వర్గీకరణ శాస్త్రీయంగా జరగాలి

## యంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి గాదగోని

మిర్యాలగూడ ,ఫిబ్రవరి 20:-( వార్త మిర్రర్) యంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ నిర్ణయాలను రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వస్కుల మట్టయ్య, నల్గొండ జిల్లా కార్యదర్శి వసుకుల సైదక్క రాష్ట్ర కమిటీ సభ్యులు పోతుగంటి కాశీలతో కలిసి మిర్యాలగూడ లో విడుదల చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ యంసిపిఐ (యు) వ్యవస్థాపక నేత, వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు ఐదు ఎన్నికల విజేత, భూస్వామ్య దోపిడీ పాలకవర్గాల కు సింహ స్వప్నం, కమ్యూనిస్టు సామాజిక ఉద్యమ పితామహుడు అసెంబ్లీ టైగర్ అమరజీవి మద్ది కాయల ఓంకార్ గారి శతజయంతి వార్షికోత్సవాలు సంవత్సరం పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని అందులో బాగంగా 2025 మే12 న వారి పుట్టినరోజు ఈ శతజయంతి వార్షికోత్సవాలు వరంగల్ జిల్లా మచ్చాపూర్ వద్ద నిర్మాణం అయిన వారి స్మారక స్థూపం వద్ద ఘనంగా పారంబించి 12 నెలలు పాటు రాష్టం లోని 33 జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించి హైదరాబాద్ లో భారీ సభ నిర్వహించాలని 2026 మే12న వరంగల్ జిల్లాలో శత జయంతి ఉత్సవాలు నిర్వహించాలనీ నిర్ణయించినట్టు తెలిపారు. 1986లో బిసి రిజర్వేషన్ పై, మురళీధర్ రావు కమీషన్ సిఫార్సుల అమలు కోసం వారు చేసిన కృషి నాడు కమ్యూనిస్టు పార్టీ లు బిసి రిజర్వేషన్ కు వ్యతిరేకంగా తీసుకొన్న నిర్ణయం ఎలా తప్పో వర్గ వ్యవస్థలో భాగమే కుల వ్యవస్థ కావాలని, ఆదివాసీ గిరిజన ప్రజలకు స్వయం నిర్ణయాధికారం కావాలని అందుకు భద్రాచలం రాజధానిగా ప్రకటించాలని అనుసూచిత గిరిజన ప్రాంతాల్లో కి గిరజనేతరుల వలుసలు అరికట్టాలని, ఆదివాసీ గిరిజనులకు కల్పించిన అన్ని చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ ముందు పదిహేను రోజులు ధర్నాలు పోరాటాలు నిర్మాణం చేసి అసెంబ్లీ వేదికగా రాజి లేని పోరాటాలు నిర్మాణం చేశారు, కమ్యూనిస్టులు సాగించు కొంటున్న భౌతిక దాడులు, సైద్ధాంతిక ఘర్షణలు ద్వారా కమ్యూనిస్టు ఉద్యమ త్యాగాలు ఫలాలు పలచన అవుతున్నాయని అంగీకారం ఉన్న మేరకు అయిన వ్యక్తిగత హింసావాదం అనుసరించే పార్టీలను మినహాయింపు చేసి మిగిలిన కమ్యూనిస్టు పార్టీలు ఐక్యకార్యాచరణలోకి రావాలని తీవ్ర కృషి చేసి ఒకే వేదికపై పైకి తీసుకొచ్చి నేడు అదే




వేదికపై కమ్యూనిస్టు వామపక్షాలు పోరాటాలు నిర్వహించే విదంగా పటిష్టమైన మార్గం ఏర్పాటు చేశారని ఆలాంటి మహెూన్నత మార్క్సిస్టు మహెూద్యమ నేత కామ్రేడ్ ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించాలని యంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ నిర్ణయంను అన్ని వర్గాల ప్రజలు ఆదరించాలని పిలుపు నిచ్చారు. రానున్న శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో జనాభా నిష్పత్తి ప్రకారం, అన్ని రంగాల్లో ఉన్న ప్రజలకు అనుకూలంగా బడ్జెట్ రూపోందించి రాష్ట్ర అభివృద్ధికి తలమానికంగా బడ్జెట్ కెటాయింపులు జరుగాలని ఈ లోపు బిసిలకు సబ్ ప్లాన్ రూపోందించి, అన్ని వర్గాలకు ప్రాదాన్యత ఇవ్వాలని, మహిళా సంక్షేమానికి, యువజన, ఉద్యోగ వర్గాలకు, విద్యా రంగానికి, ఆరోగ్య రంగానికి, వ్యవసాయ రంగానికి, పారిశ్రామిక రంగానికి జనాభా నిష్పత్తిలో ప్రభుత్వం రంగం ను ప్రోత్సాహంతో ముందుకు తీసుకు వెళ్ళే విధంగా తాగు, సాగునీరు, సాగునీటి ప్రాజెక్టుల బడ్జెట్ కెటాయింపులు శాస్త్రీయంగా చేయాలని ఇందుకోసం యంసిపిఐ(యు) పార్టీ దశల వారిగా ప్రజా ఆందోళన కార్యక్రమాలను నిర్మాణం చేయాలని ప్రజా సంఘాలు ఎక్కడిక్కడ ఆయా రంగాల్లో శాస్త్రీయమైన కెటాయింపు కోసం ఉద్యమాలు నిర్మాణం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అందులో బాగంగా ఈ నెల 28న అన్ని తహసీల్దార్ ఆఫీసు ల ముందు ధర్నాలు చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపు నిచ్చిందన్నారు. కమ్యూనిస్టు ప్రణాలిక విడుదల అయిన ఫిబ్రవరి 21 న రెడ్ బుక్ డే నిర్వహించాలని ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా శాఖలు అన్ని స్టడీ సర్కిల్సు నిర్వహించాలని రాష్ట్ర కమిటీ పిలుపు నిచ్చిందనీ తెలిపారు.

# మతమార్పిడిలు జరుగుతున్న తరుణంలో హిందువులకు అండగా శివాజీ సైన్యం నిలిచిందన్న

### హిందు వాహిని ప్రచారక్ గీత ఆనంద్

### జమ్మూ కాశ్మీర్, పశ్చిమబెంగాల్, బంగ్లాదేశ్ లలో హిందువుల పై జరుగుతున్న దాడులను చూసి హిందువులు జాగృతం కావాలని కోరిన

### రాష్ట్రీయ శివాజీ సేన అధ్యక్షుడు శ్రీనివాసచారి.

సంస్థాన్ నారాయణపుర్, ఫిబ్రవరి 20(వార్త మిర్రర్ ప్రతినిధి ఉప్పల వెంకటేష్):యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండలంలో చత్రపతి శివాజీ మహారాజ్ 395 వ జయంతిని పురస్కరించుకొని బుధవారం సాయంత్రం మండల శివాజీ అభిమానులు భారీ బైక్ ర్యాలీని నిర్వహించడం జరిగింది. మండల కేంద్రంలోని రామలింగేశ్వర ఆలయం నుండి శేరిగూడెం గ్రామంలో గల శివాజీ విగ్రహం వరకు బైకులపై ర్యాలీగా వెళ్లి శివాజీకి నివాళు లర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్రీయ శివాజీ సేన అధ్యక్షుడు తాడోజు శ్రీనివాసచారి, హిందు వాహిని తెలంగాణ ప్రాంత ప్రచార ప్రముఖ్ గీస ఆనంద్ పాల్గొని మాట్లాడారు.మొగల్ చక్రవర్తులను మట్టికరిపించి హిందూ సామ్రాజ్య స్థాపన కోసం పదహారేళ్ల వయస్సు నుండే పోరాడిన ఛత్రపతి శివాజీ మహారాజ్ ను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు.తల్లి జిజియా భాయ్ శివాజీ చిన్నతనం నుండే హిందుత్వం,హిందూ ధర్మం కోసం పోరాడేందుకు ఓనమాలు నేర్పింది.మొగల్ సైన్యం హిందూ మహిళలను చిత్రహింసలకు గురిచేసి అత్యాచారాలు చేశారు.మత మార్పిడులకు పాల్పడ్డారు వాటిని ప్రతిఘటిస్తూ శివాజీ సైన్యం హిందువులకు అండగా నిలిచింది.గురువు సమర్థ రామదాసు శిశ్యరికంలో శివాజీ హనుమాన్ మందిరాలను, హనుమాన్ వ్యాయామశాలలను నిర్మించారు అని గుర్తు చేశారు. అలాగే హిందువులు ఐకమత్యంగా లేకపోవడం వల్ల కలిగే నష్టాలు వివరిస్తూ గతంలో కాశ్మీర్



లో, ప్రస్తుతం బంగ్లాదేశ్ లో హిందువులపై జరిగిన దాడులను, ఊచకోతలను, ధన మాన ప్రాణాలకు నష్టం కలిగిస్తున్న చర్యలపై తీవ్రంగా ఖండిస్తూ అలాంటి పరిస్థితి మనకు రాకుండా ఉండాలంటే హిందువులందరూ జాగృతం కావాలని పిలుపునిచ్చార. బిజెపి మండల అధ్యక్షుడు సూర్య రాజు గౌడ్ మాట్లాడుతూ హిందుత్వం కోసం పోరాడిన మహాయోధుడు వీరుడు అని కొనియాడారు. మన ప్రాంతంలో హిందూ పండుగలను హేళన చేసే చర్యలు నేటికీ ఉర్సు ఉత్సవాల పేరుతో నిర్వహిస్తున్నారు. వాటిని హిందువులు బహిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా సహా సంయోజక్ గరిశ శేఖర్, వీహెచ్పీ మండలాధ్యక్షుడు ఐత రాజు స్వామి,సంపతి సుధాకర్ రెడ్డి ,బద్దం వెంకట్ రెడ్డి, ఉష్కాగుల గిరిబాబు, రాసమల్ల ముత్యాలు, వెలిజాల శీను, నార్సింగ్ రమేష్, కోగురి శ్రవణ్, ఎదుటి తిరుమలేష్ సాగర్, ఏలే సుభాష్, వీరమల్ల అరుణ్,నవీన్,గణేష్,అనిల్, ఏనాల తిరుమల రెడ్డి , గూడూరు మంజునాథరెడ్డి, సింగం నాగరాజు ,కాసుల యాదయ్య, గొల్లూరి సాయి సాగర్, లింగారెడ్డి,కడ్తాల స్వామి వర్ధం రాజు, బద్ధం సాయికిరణ్, నీళ్ల సురేష్, గంటికా మహేష్, రాపర్తి నవనీత్, మారసనీ సాయి, మద్ది అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ డిగ్రీ కళాశాలలపై బకాయిల బండ

### కళాశాల నిర్వహణకు ఇబ్బందిగా ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలు

### రంగారెడ్డి జిల్లా డిగ్రీ కళాశాల కమిటీ అధ్యక్షులు రాపర్తి సురేష్ గౌడ్

రామంతపూర్ వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)




బడుగు, బలహీనవర్గాల విద్యార్థులు ఉన్నత విద్యకు దూరంకాకూడదనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఫీజురీ యింబర్స్ మెంట్(ఆర్‌టీఎఫ్, బోధన రుసుం), ఉపకార వేతనాల (ఎంటీఎఫ్, మెస్‌చార్జీలు)ను అందిస్తోంది. విద్యా సంవత్సరం పూర్తయ్యేలోపు అందాల్సిన ఫీజురీయిం బర్స్‌మెంట్ సకాలంలో విడుదల చేయకపోవటంతో కళా శాలలను నడపలేకపోతు న్నామని అన్నారు రాపర్తి సురేష్ గౌడ్ మూడేళ్లుగా ఆయా డిగ్రీ కళాశాలలకు సుమారు రూ.120కోట్ల మేర ఫీజురీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాలు బకాయిలు రావాల్సి ఉందంటున్నారు. అధ్యాపకుల వేతనాలు, భవనాల అద్దెలు, విద్యుత్ బిల్లులు, యూనివర్సిటీ రుసుములు, ఇతర చెల్లింపులు చెల్లించలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా డిగ్రీ ప్రైవేట్ కళాశాల కమిటీ అధ్యక్షులు రాపర్తి సురేష్ గౌడ్

## కల్తీకల్లు పేరుతో గౌడన్నలకు సర్కార్ వేధింపులు

### గౌండ్ల జోలికొస్తే ఊరుకునేది లేదు- బోడ వెంకటరమణ గౌడ్ హెచ్చరిక

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్



గౌడ్ అన్నల మెడపై సర్కారు వారి ఎక్సైజ్ శాఖ వేధింపులకు గురి చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయని అన్నారు. అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులు పెడుతున్నట్లు గౌడ్ అన్నలు వాపోతున్నారని అన్నారు. గౌడ సామాజిక వర్గానికి అభివృద్ధి సంక్షేమంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ఎక్సైజ్ ,యాంటీ నార్కోటిక్, బ్యూరోల ద్వారా కళ్ళు దుకాణాలపై దాడులు చేస్తూ,దుకాణాల యజమానులను తీవ్రంగా వేధిస్తున్నట్లు బాధితులు చెప్తున్నారు అన్నారు. కళ్ళు దుకాణాల్లో నిత్యం పరీక్షలు చేస్తూ ఏదో ఒక కారణం చెప్పి కళ్ళు ధ్వంసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గౌడన్నలు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈత వనాల పెంపుపై శ్రద్ధ లేదని రాష్ట్రవ్యాప్తంగా ఈత వనాలని పెంచింది హరితహారం లో భాగంగా 2023 నవంబర్ నాటికి సుమారు నాలుగు కోట్లకు పైగా ఈత. తాటి మొక్కలను నాటింది ప్రస్తుత ప్రభుత్వం వాటి ఆలనా పాలన పట్టించుకోకపోవడం లేదని గౌడ్ అన్నలు తెలుపుతున్నారని అన్నారు. ఈత. తాటి వనాలు అందుబాటులోకి వస్తే రాష్ట్రం మొత్తం స్వచ్ఛమైన నీరా అందించొచ్చని కల్తుకల్లి పేరుతో తమను నిత్యం వేధిస్తున్నారని దుకాణాల దారుల సంఖ్య తగ్గిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గౌండ్ల జోలికి వస్తే ఊరుకునేది లేదని అన్నారు. బిజెపి సీనియర్ నాయకులు గోడ వెంకటరమణ గౌడ్ హైదరాబాదులోని గౌడ్ అన్నల ఆత్మగౌరవ పతాక "నీరా కేఫ్" ను పట్టించుకునే నాధుడేలేడు. ప్రభుత్వాన్ని గౌడ్ అన్నల తరఫున హెచ్చరిస్తున్నట్లు తెలిపారు

## రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యదర్శిగా షేక్ జాను నియామకం




మిర్యాలగూడ , ఫిబ్రవరి 20:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణానికి చెందిన షేక్ జాను రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యదర్శిగా నియమిస్తూ అఖిల భారత మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు అలకలంబ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు మొగిలి సునీతారావు నియమిస్తూ నియామక పత్రాలు హైదరాబాద్ గాంధీ భవన్ లో అందజేశారు. షేక్ జాను గతంలో మహిళా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా పని చేశారు. డిల్లి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారం చేశారు.



## రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రిలో మెగా ఎన్ఎస్వీ క్యాంపు విజయవంతం

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఫిబ్రవరి 20

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కుటుంబ నియంత్రణ కోసం మెగా ఎన్ఎస్వీ (నాన్ స్కాల్పల్ వాసెక్టమీ) శాస్త్రచికిత్స శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ ఆదేశాల మేరకు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శశికాంత్ రెడ్డి, ఒడ్డెలింగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహించబడింది.ఈ ప్రత్యేక శిబిరంలో డాక్టర్ యాఖుబ్ పాషా మోటిమోడ్ విధానంలో కోత-కుట్టులేని శస్త్రచికిత్సలు నిర్వహించారు. మొత్తం 41 మంది పురుషులకు ఈ విధానం ద్వారా శస్త్రచికిత్స చేయడం జరిగింది. క్యాంప్ నిర్వహణను కోఆర్డినేటర్ డాక్టర్ రవిశంకర్ పర్యవేక్షించగా, శిబిరం విజయవంతంగా పూర్తి అయ్యింది. ఈ శిబిరం ద్వారా పురుషుల కుటుంబ నియంత్రణపై అవగాహన పెంపొందించేందుకు వైద్య బృందం ప్రత్యేకంగా శ్రద్ధ వహించారు.



## మొదటి ప్రాధాన్యత ఓటు వేసి

## గోపాల్ రెడ్డి పన్నాలను అత్యధిక మెజార్టీ గెలిపించాలి.

## - నాగేశ్వరరావు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 20:-( వార్త మిర్రర్)

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణ జన సమితి బలపరిచినటువంటి ఉద్యమ ఉపాధ్యాయుడు గోపాల్ రెడ్డి పన్నాల ను మొదటి ప్రాధాన్యత ఓటు క్రమ సంఖ్య ఎనిమిదో నెంబరు ఎదురుగా ఒకటి వేసి అత్యధిక మెజార్టీతోటి గెలిపించ వలసినదిగా ఉపాధ్యాయ ఓటర్లను అభ్యర్థించడం జరిగినది, దీనిలో భాగంగా కుక్కడం, మాడుగుల పల్లి, కేంద్రాల్లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులను కలిసి గోపాల్ రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ప్రచారం చేశారు. ప్రచార కార్యక్రమంలో, తెలంగాణ జన సమితి నల్లగొండ జిల్లా జనరల్ సెక్రెటరీ గుండెబోయిన నాగేశ్వరరావు మరియు ఎస్పీ నాయుడు మిర్యాలగూడ పట్టణ బాధ్యులు తదితరులు కలిసి ప్రచారం చేయడం జరిగింది.

# రైతులకు అవసరమైన యూరియా ఎరువులు తక్షణమే సరఫరా చెయ్యాలి

## యూరియా కొరతతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు.

## బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు ముత్యం రెడ్డి



వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఫిబ్రవరి 20

జగిత్యాల జిల్లాలో రైతులు యూరియా ఎరువుల కొరతతో తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేసవికాలంలో మొక్కజొన్న, వరి చెరు పుట్ట దశలో ఉండటం వల్ల అత్యవసరంగా అవసరమైన యూరియా సరఫరాలో జాప్యం ఏర్పడడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వేసవికాలం పంటలకు సరిపోయే యూరియా నిల్వ ఉంచడంలో అధికారులు నిర్లక్ష్యం చేశారు. ప్రభుత్వం అందించాల్సిన యూరియా సరఫరా రాకపోవడంతో, మోసపోయే పరిస్థితి నెలకొంది. బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు యూరియా కొనాల్సిన పరిస్థితి ఉంది. ఈ నేపథ్యంలో జిల్లా వ్యవసాయ అధికారులు మరియు మార్క్ఫెడ్ అధికారులను తక్షణమే చర్యలు తీసుకోవాలని, రైతులకు అవసరమైన యూరియా ఎరువులు అందించాల్సిందిగా డిమాండ్ చేస్తున్నాం. ప్రభుత్వం ఈ సమస్యను త్వరగా పరిష్కరించకపోతే, రైతులు పెద్ద ఎత్తున రోడ్డుపైకి వచ్చి ఆందోళన ఆందోళనలో చేపడతామని బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు ముత్యం రెడ్డి డిమాండ్ చేస్తున్నారు.




# కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## మాజీ మున్సిపల్ చైర్మన్ లయన్ మోర హన్మాండ్లు

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఫిబ్రవరి 20లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని మాజీ మున్సిపల్ చైర్మన్ లయన్ మోర హన్మాండ్లు అన్నారు. గురువారం జగిత్యాల జిల్లా రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కరీంనగర్ రేకుర్తి కంటి హాస్పిటల్ వైద్యులచే మండలంలోని ఇటిక్యాల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో చేపట్టిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 153 మందికి కంటి పరీక్షలు చేయగా 36 మందిని ఆపరేషన్ కోసం గుర్తించి రేకుర్తి కంటి హాస్పిటల్ కు వైద్యతో సహా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాయికల్ లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు మారుమూల గ్రామాల్లో విస్తరించాలన్నారు. లయన్స్ క్లబ్ సుమారు 2036 మందికి కంటి ఆపరేషన్లతో పాటుగా మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. అనంతరం శ్రీని ల్యాబ్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్ నిర్ధారణ పరీక్ష శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు మ్యాకల రమేష్, కొమ్ముల ఆది రెడ్డి, బత్తిని భూమయ్య, కాటిపల్లి రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నరేష్, కోశాధికారి కట్ల నర్సయ్య, లయన్స్ క్లబ్ సభ్యులు బొడుగం అంజిరెడ్డి, కనపర్తి శ్రీనివాస్, మండలజు శ్రీనివాస్, బెక్కెం తిరుపతి, జిల్లాల సూర్యం రెడ్డి, వైద్యులు ప్రభాకర్, ల్యాబ్ టెక్నీషియన్ లు అందే రంజిత్, కటకం లవకుమార్, రాజేందర్, పంచాయతీ కార్యదర్శి రాజేష్, విడిసి అధ్యక్షులు నల్ల గంగారెడ్డి, నాయకులు కాటిపెల్లి గంగారెడ్డి, కొల్లూరి వేణు తదితరులు పాల్గొన్నారు.



# ఆడపడుచులకు అండగా రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్



కల్వకుర్తి కడ్తాల్ ఫిబ్రవరి 20 వార్త మిర్రర్ ప్రతినిధి:-కడ్తాల్ మండలంలోని పేదింటి వివాహాలకు జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ రూ" 42000 వేల రూపాయల ఆర్థిక సాయంతో పాటు మేనమామ కట్నం కింద పట్టుచీర అందించడం జరిగింది. కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన కానుగుల అలివేలు భర్త నాగయ్య దంపతుల కూతురు విజయలక్ష్మి వివాహానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ" 21000 రూపాయల ఆర్థిక సాయంతో పాటు మేనమామ కట్నం కింద పట్టుచీరను ట్రస్ట్ చైర్మన్ లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ నాయక్ అందించారు. గానుగమర్ల గ్రామపంచాయతీ పరిధిలోని కాను గుబాయి తండాకు చెందిన నేనావత రాజు అనిత కుమార్తె ఝాన్సీ వివాహానికి రూ"2,10,000 వేల రూపాయల ఆర్థిక సాయంతో పాటు మేనమామ కట్న కింద పట్టుచీరను అందించారు. అలాగే ఝాన్సీ వివాహానికి స్థానిక నాయకులు డైరెక్టర్ సేవ్యా నాయక్ర రూ"25000 మాజీ ఉప సర్పంచ్ నేనావత్ శారద పాండు రూ"50,000 వేల రూపాయల ఆర్థిక సాయం అందించగా మాజీ వార్డు సభ్యులు నెనావత్ లక్ష్మణ్ 75,000వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు.వారికి తోడుగా , బీఆర్ఎస్ నాయకులు శ్రీను 10,000 వార్డు మెంబర్ భీమన్ 4000, శంకర్ నాయక్ 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ నాయకులు లాయక్ అలీ మహేష్ హెచ్ ఆర్ దాసు కిషన్ శ్రీకాంత్ వెంకటేష్ శ్రీశైలం కృష్ణ రతన్ సక్రు వినోద్ రవి నరేష్ నాగేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# శివ స్వాములకు అన్నదానం

## బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ జెడ్పిటిసి బొల్ల శివశంకర్

వార్తా మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 20

చౌటుప్పల్ మండల కేంద్రం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,సంస్థాన్ నారాయణపురం మండలం మాజీ జడ్పిటిసి బొల్ల శివశంకర్-కవితల పెళ్లిరోజు సందర్భంగా చౌటుప్పల్ మండలం వలిగొండ రోడ్డులో గల నూతన శివాలయంలో గల శివ స్వాములకు గురు స్వాములకు,దోర్నాల గజేందర్ పద్మశాలి గురు స్వామి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గురు స్వాములు అధిమూలం శంకర్ జులు శంకర్ , బండి స్వామి,కుక్కల నర్సింహా, భోగ నర్సింహా, కోయడ కృష్ణ, వనం సత్యనారాయణ,ముప్పిడి కృష్ణ, పిట్టల సదానథం తదితరులు పాల్గొన్నారు

# చౌటుప్పల్ ప్రభుత్వాసుపత్రిలో శాశ్వత సూపరిండెంట్ నియమించలి

## వంద పడకల హాస్పిటల్ ను త్వరగా పూర్తి చేయలి

## డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ

## రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 20చౌటుప్పల్ మండల కేంద్రంలోని గురువారం రోజున ప్రభుత్వ ఆసుపత్రిలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో వైద్యులు అందుబాటు లేకపోవడం శోచనీయం అన్నారు.ఎక్రే రే,స్కానింగ్ పరికరాలు అందుబాటులో ఉన్న రేడియాలిస్టు లేకపోవడంతో నిరూపయోగంగా ఉందని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి శాశ్వత సూపర్ండెంట్ నియమించాలని అన్నారు. ప్రభుత్వాసుపత్రికి అంబులెన్స్ వెహికల్ ఉన్న డ్రైవర్ లేకపోవడంతో నిరుపయోగంగా ఉందని అన్నారు ప్రభుత్వ ఆసుపత్రిలో రిజిస్టర్ లో 15 మందితో నర్సులు ఉన్న పూర్తిస్థాయిలో పనిలో లేకపోవడం విచారకరమని అన్నారు. మండలంలో నేషనల్ హైవే విస్తరించడంతో ప్రభుత్వ ఆసుపత్రిలో బేసిక్స్ బెడ్స్ లేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యమని అన్నారు. ల్యాబ్ లో కంప్యూటర్ ఆపరేటర్ లేకపోవడంతో ల్యాబ్ పనులు సజావుగా సాగడం లేదని అన్నారు. ల్యాబ్ లో అత్యవసరంగా సిడిపి మిషన్ ఏర్పాటు చేయాలని అన్నారు. అన్ని రకాల మెడిసిన్ ను అందుబాటులో ఉంచాలని అన్నారు.నూతనంగా నిర్మిస్తున్న ఉండ పడకల హాస్పిటల్ ను



సందర్శించడం జరిగింది త్వరితగతిన వంగపడకల హాస్పిటల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. డివైఎఫ్ఐ సర్వేలో అనేక లోపాలు బయటపడ్డాయని అన్నారు.సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని అన్నారు.ఈ డివైఎఫ్ఐ ప్రభుత్వ ఆసుపత్రి సర్వే కార్యక్రమంలో డ్యూటీ డాక్టర్ దేవేందర్,డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ ఖయ్యూమ్,గుడ్డేటి సుజిత్, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రత్నం శ్రీకాంత్, నాయకులు సుక్క శ్రీకాంత్, బోయ పృధ్వి, బర్రె రవితేజ, ఆస్పత్రి రోగులు తదితరులు పాల్గొన్నారు



# దామరచర్ల గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో బేటి బచావో- బేటి పడావో

## ఋతుక్రమంపై అవగాహన

మిర్యాలగూడ , ఫిబ్రవరి 20:-( వార్త మిర్రర్) దామరచర్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ ఎన్. చంద్రకళ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా మహిళా సాధికారత కేంద్రంచే బేటీ బచావో-బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా, కిశోర బాలికలకు ఋతుక్రమంపై అవగాహన సదస్సు గురువారం దామరచర్ల గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా చంద్రకళ మాట్లాడుతూ బాలికలకు సమాజంలో సమస్యలు ఎదురైనప్పుడు, ధైర్యంగా ఎదుర్కోవాలని, ఒక లక్ష్యంను ఏర్పాటు చేసుకోవాలని, వారి భవిష్యత్తును బంగారు బాటగా మలచుకోవాలని వివరించారు. అదేవిధంగా గుడ్ యూనివర్స్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు తబసుమ్ బాలికలకు అవగాహన కల్పించి రీ యూజబుల్ ప్యాడ్స్ అందజేశారు. కార్యక్రమంలో ఎంఇఓ ఎం. బాలాజీనాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వరూప బిఆర్పి కో ఆర్డినేటర్ హరిత, దామరచర్ల పిహెచ్సి డాక్టర్ నసిమా బేగం, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, సఖి లీగల్ కౌన్సిలర్ గీత, అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్, గురుకుల పాఠశాల విద్యార్థినులు, కిషోర బాలికలు, టీచర్స్ పాల్గొన్నారు.

# వేతనాలు అందక ఆందోళనలో గ్రామ పంచాయతీ సిబ్బంది

## సీఐటీయూ జగిత్యాల జిల్లా కమిటీ కార్యదర్శి పులి మల్లేశం



వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఫిబ్రవరి 20 గత సంవత్సరం 2024 డిసెంబర్ నెల వరకు ఎక్కడైతే గ్రామ పంచాయతీ సిబ్బందికి వేతనాలు కొరకు చెక్కులు కొట్టనటువంటి పంచాయతీలో ప్రభుత్వమే నూట ముప్పై తొమ్మిది ( 139 ) కోట్లు విడుదల చేసి కార్మికులకు ఒక్కొక్కరికి వేతనాల చెక్కులు కొట్టి పంచాయతీ సిబ్బంది యొక్క వేతనాలు అందచేసినారు. కానీ అప్పటికే డిసెంబర్ నెలకు ముందు రెండు నెలల నుండి మినిమం ఐదు నెలల వరకు పెండింగ్ వేతనాలు కొరకు కొట్టినటువంటి చెక్కులు ట్రెజరీ లో ( యస్,టీ,వో ) లో పెండింగులో ఉండడం వలన నేటికీ ఆ వేతనాలు అందక మరియు రాష్ట్ర ప్రభుత్వం 2025 , జనవరి నెల నుండి గ్రీన్ ఛానల్ ద్వారా గ్రామ పంచాయతీ సిబ్బంది యొక్క బ్యాంక్ ఖాతా లో వేస్తామని ఆధార్ మరియు బ్యాంక్ ఖాతా లు తీసుకొని నేటికీ ఫిబ్రవరి 20 వరకు నెల ఇరువై రోజులు గడిచినా కానీ గత బకాయి చెక్కుల యొక్క వేతనాలు మరియు ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే గ్రామ పంచాయతీ సిబ్బందికి వేతనాలు ఇస్తామన్న వేతనాలు రాక మా కుటుంబాలు పూట గడవటం దిన దిన గండంగా మారటంతో పాటు అప్పుల పాలు అవుతున్నాం. ఇప్పటికైనా జిల్లా మరియు మండల పంచాయతీ అధికారులు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలి ఈ పేద దళిత కార్మికులను ఆదుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం వచ్చే 2025 - 2026 బడ్జెట్ సమావేశాల్లో మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయుటకై, జీవో నెంబర్ 51 సవరించాలి. ఇప్పటికే పని చేస్తున్న సిబ్బంది యొక్క పేర్లు ఆన్ లైన్ లో నమోదు చేయుటకు, పర్మినెంట్, ప్రమోషన్, రిటైర్మెంట్ బెనిఫిట్, ఈ,యస్, ఐ , పి,ఎఫ్, పాత పద్ధతిలోనే కేటగిరీల వారీగా విధులు కొనసాగించుటకు, కేటగిరీల వారీగా విధులు నిర్వహిస్తున్న వారికి జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు సవరించాలి, కనీస వేతనాల చట్టం అమలు చేయుటకు, ఈ సమావేశాలలో ఆమోద ముద్ర వేసి తీర్మాణించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ జగిత్యాల జిల్లా కమిటీ కార్యదర్శి పులి మల్లేశం ఒక ప్రకటన లో తెలియజేశారు.



# బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ జెడ్పిటిసి బొల్ల శివశంకర్-కవితల పెళ్లిరోజు సందర్భంగా.

## - శివ స్వాములకు అన్నదాన వితరణ నిర్వహించిన గురు స్వామి దోర్నాల గజేందర్ నేత

ఉమ్మడి నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి...

చౌటుప్పల్ మండల కేంద్రం లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,సంస్థాన్ నారాయణపురం మండలం మాజీ జడ్పిటిసి, అఖిలభారత పద్మశాలి సంఘం రాజకీయ విభాగం అధ్యక్షులు బొల్ల శివశంకర్-కవితల పెళ్లిరోజు సందర్భంగా చౌటుప్పల్ మండలం వలిగొండ రోడ్డులో గల నూతన శివాలయంలో శివ స్వాములకు గురు స్వాములకు, దోర్నాల గజేందర్ పద్మశాలి గురు స్వామి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గురు స్వాములు అధిమూలం శంకర్ జులు శంకర్ , బండి స్వామి,కుక్కల నర్సింహా, భోగ నర్సింహా, కోయడ కృష్ణ, వనం సత్యనారాయణ,ముప్పిడి కృష్ణ, పిట్టల సదానథం తదితరులు పాల్గొన్నారు.



# వైదేహి నగర్ నార్త్ కాలనీ లోని రోడ్ నెంబర్ 4/2 లో కొత్తగా ట్రాన్స్ ఫారం ఏర్పాటు

## - ట్రాన్సుఫారం ఏర్పాటు కు సహకరించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి,విద్యు శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన కాలనీ అధ్యక్షుడు పోగుల రాంబాబు

ఎల్బీనగర్ 20, ఫిబ్రవరి:బి.యన్.రెడ్డి డివిజన్ పరిధిలోని వైదేహినగర్ నార్త్ కాలనీలోని రోడ్ నెంబర్ 4/2 అదనంగా ట్రాన్స్ ఫారం కొత్తగా ఏర్పాటు చేశారు. లోవోల్టేజ్ సమస్య ఉందని అట్టి రోడ్లలోని ఇండ్లలో నివాసితుల కోరిక మేరకు కొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు గతంలో అసోసియేషన్ తరపున వినతిపత్రం ఇచ్చామని, దానికి స్పందించిన అధికారులు నవంబర్ 28 న పాత ట్రాన్స్ఫార్మర్ పక్కన ఉన్న ప్రదేశాన్ని విద్యుత్ శాఖకు సంబంధించిన కాంట్రాక్టర్ తో కలిసి పర్యవేక్షించి ఆ ప్రదేశంలో కొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు అధ్యక్షుడు రాంబాబు చెప్పారు. విద్యుత్ శాఖ అధికారులు, కాంట్రాక్టర్ సిబ్బందితో డిసెంబర్ 23 న కొత్త ట్రాన్స్ఫార్మర్ అమర్చారని తెలిపారు. ఈ సందర్భంగా వైదేహి నగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పోగుల రాంబాబు మాట్లాడుతూ కొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు కోసం సహాయ సహకారాలు అందించిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డికి, విద్యుత్ శాఖ అధికారులకు, తెలంగాణ ప్రభుత్వానికి అసోసియేషన్ తరపున ధన్యవాదాలు తెలిపారు.





# రెండు కుటుంబాలకు అండగా నిలచిన రాష్ట్ర సగర సంఘం

## - ఉప్పరి శేఖర్ సాగర ఆధ్వర్యంలో సగరుల మహాధర్నా

నాగర్ కర్నూల్ వార్త మిర్రర్ ప్రతినిధి

నాగర్ కర్నూల్ జిల్లాలో తెల్కపల్లి మండలంలో నిన్న జరిగినటువంటి యాక్సిడెంట్ కేస్ అనంతసాగర్ గ్రామానికి చెందినటువంటి బాధ్యత కుటుంబాలకు న్యాయం జరిగేలా ఈరోజు రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్ ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర,రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి విజయ లక్ష్మి సగర, రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు, చుట్టు పక్కల మండలాలు గ్రామాల సగర బంధువులు ఈ ధర్నా లో అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది బాధ్యత కుటుంబాలకు 15 లక్షల రూపాయలు యాక్సిడెంట్ చేసిన వాళ్ళ నుండి ఇప్పియడం జరిగింది.. అదేవిధంగా ఇన్సూరెన్స్ మరియు కుటుంబాలకి చెందినట్లు మాట్లాడడం జరిగింది.



# రిపోర్టర్ రేవెల్ల రామచందర్ ప్రధమ వర్ధంతి లో పాల్గొన్న రవి యాదవ్

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి పాపిరెడ్డి కాలనీలో ఉండే చార్మినార్ ఎక్స్ ప్రెస్ 6న్యూస్ రిపోర్టర్ రేవెల్ల రాంచందర్ ప్రథమ వర్ధంతి సందర్భంగా రామచందర్ చిత్రపటానికి మారబోయిన రవి యాదవ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు రవి యాదవ్ మాట్లాడుతూ రాంచందర్ ఎంతో ఆప్యాయంగా పలకరించేవాడు అందరిలో కలిసిమెలిసి ఉండేవాడు అని ఈసందర్భంగా గుర్తు చేసుకున్నారు. రామచందర్ కుటుంబానికి ఎటువంటి సహాయంకావాలన్నా నేను అండగా ఉంటానని ఆ కుటుంబానికి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నరామచందర్ తమ్ముడు రేవల్లే కుమార్, రేవల్లే జమ్మయ్య, మల్లేష్, సాయి నందన్ ముదిరాజ్, రిపోర్టర్స్ షకీల్, కర్ర బాబు, అశోక్, మురళి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## దూసుకుపోతున్న మినాక్షిచౌదరి

ఇండస్ట్రీలో చాలా మంది ఓవర్ నైట్ లో స్టార్స్ గా మారిపోయారు. కొంతమంది స్టార్ డమ్ కోసం ప్రయత్నిస్తున్నారు. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో దూసుకుపోతున్నారు. కొంతమంది కొన్ని సినిమాలతోనే కనిపించకుండా పోయారు. ఇక మరికొంతమంది వరుస సినిమాలు చేస్తున్నారు. అయితే చాలా మంది భామలు వరుసగా సినిమాలు చేస్తున్నప్పటికీ అదృష్టం కలిసి రాక హిట్స్ అందుకోలేకపోతున్నారు. మరికొంతమంది మాత్రం హిట్స్ తో దూసుకుపోతున్నారు. పై ఫొటోలో కనిపిస్తున్న బ్యూటీ 4 నెలల్లో 3 హిట్లు అందుకుంది. అంతే కాదు ఆ సినిమాలు 850 కోట్ల కలెక్షన్స్ రాబట్టాయి ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? ఇప్పుడు స్టార్ హీరోలు కూడా ఆమె డేట్స్ కోసం ఎదురుచూస్తున్నారు. ఇంతకూ ఆ బ్యూటీ ఎవరో తెలుసా.? ఆమె ఎవరో కాదు ఇప్పుడు టాలీవుడ్ లో ఎక్కడ చూసినా ఆమె పేరే వినిపిస్తుంది. ఆ భామ ఎవరో కాదు లేటెస్ట్ సెన్సేషన్ మీనాక్షి చౌదరి. మీనాక్షి చౌదరి ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ.. బిజీగా మారింది. అక్కినేని హీరో సుశాంత్ హీరోగా నటించిన ఇచ్చట వాహనములు నిలుపరాదు సినిమాతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది మీనాక్షి చౌదరి. ఆతర్వాత వరుసగా సినిమాలు చేసింది. రవితేజ హీరోగా నటించిన ఖిలాడి సినిమాలో తన అందంతో ఆకట్టుకుంది. ఇక బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసింది. తెలుగుతో పాటు తమిళ్ లోనూ సినిమాలు చేస్తుంది ఈ అమ్మడు. తమిళ్ లో రీసెంట్ గా విజయ్ గోట్ సినిమాలో నటించింది. తెలుగులో వరుస హిట్స్ అందుకుంది. 4 నెలల్లో 3 హిట్లు అందుకుంది ఈ చిన్నది. గత నాలుగు నెలల్లో మూడు హిట్స్ అందుకుంది ఈ చిన్నది. విజయ్ హీరోగా వెంకట్ ప్రభు దర్శకత్వం వహించిన ఈసినిమా 450 కోట్లకు వసూల్ చేసింది. ఈ సినిమాలో మీనాక్షి హీరోయిన్ గా చేసింది. మీనాక్షి హిట్ లిస్ట్‌లో చేరిన చిత్రం 'లక్కీ భాస్కర్'. వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది.బాక్సాఫీస్ దగ్గర రూ.100 కోట్ల వరకు రాబట్టింది. సంక్రాంతి కానుకగా బ్లాక్ బస్టర్ హిట్ కొట్టింది మీనాక్షి సంక్రాంతికి వస్తున్నాం సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. ఈ సినిమా ఏకంగా రూ. 300కోట్లకు పైగా వసూల్ చేసింది. ఇలా గత నాలుగు నెలల్లో మూడు హిట్స్ అందుకుంది ఈ చిన్నది.



## వరుస సినిమాలతో ప్రభాస్ బిజీ

రెబల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైనప్ చేసి బిజీగా ఉన్నాడు. రీసెంట్ డేస్ లో వరుస హిట్స్ తో దూసుకుపోతున్నాడు. దాదాపు ఆరేళ్ళ తర్వాత సలార్ సినిమాతో సూపర్ హిట్ ఆ అందుకున్నాడు ప్రభాస్. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఈ సినిమా యాక్షన్ ఎంటర్టైనర్ గా తెరకెక్కింది. ఈ సినిమాలో మరో హీరోగా మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ నటించాడు. ఈ సినిమా తర్వాత ప్రభాస్ కల్కి సినిమాతో మరో హిట్ అందుకున్నాడు. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కిన కల్కి సినిమా ఏకంగా వెయ్యికోట్లకు పైగా వసూల్ చేసింది. ఇక ఇప్పుడు బ్యాక్ టు బ్యాక్ సినిమాలు లైనప్ చేశారు. ఇక ప్రభాస్ లైనప్ చేసిన సినిమాల్లో సలార్ 2, కల్కి 2, రాజా సాబ్, ఫౌజీ, స్పిరిట్ సినిమాలను లైనప్ చేశారు. ఇదిలా ఉంటే ప్రభాస్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. సెలబ్రెటీలందరూ ప్రభాస్ ను తెగ పొగిడేస్తుంటారు. ప్రభాస్ మంచితనం గురించి.. ప్రభాస్ పంపించే ఫుడ్ గురించి ఎప్పుడు మాట్లాడుతూ ఉంటారు. తాజాగా నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రభాస్ గురించి ఆసక్తికర కామెంట్స్ చేశారు. పృథ్వీరాజ్ సుకుమారన్ మాట్లాడుతూ ప్రభాస్ పై ప్రశంసలు కురిపించారు. అలాగే పృథ్వీరాజ్ సుకుమారన్ మాట్లాడుతూ.. ప్రభాస్ చాలా మంచి వ్యక్తి. అతనికి చిన్న చిన్న ఆనందాలు ఎక్కువ ఇష్టం. స్టార్ డమ్ గురించి అస్సలు పట్టించుకోడు. సోషల్ మీడియాకు చాలా దూరంగా ఉంటాడు. ఇన్ స్టా గ్రామ్ లో ప్రభాస్ అకౌంట్ నుంచి షేర్ అయ్యే పోస్ట్ లు కూడా ప్రభాస్ షేర్ చేసేవి కాదు. ఈ మాట చెప్పి మీ అందరినీ నిరాశ పరిచినందుకు క్షమించండి అని అన్నారు పృథ్వీరాజ్. ప్రభాస్ ఎక్కువగా ఫామ్‌హౌస్‌లో సంతోషంగా ఉంటాడు. ఎక్కడైనా మొబైల్ పనిచేయని ప్రాంతానికి వెళ్దాం అని ఎప్పుడూ అడుగుతుంటాడు. అంత పెద్ద స్టార్ అయ్యుండి చిన్న చిన్న ఆనందాలను ఇష్టపడటం చూస్తుంటే ఆశ్చర్యంగా అనిపిస్తుంది అని అన్నారు. అలాగే సలార్ 2 త్వరలోనే ఈ సినిమా రానుందని అన్నారు.



## ఐటెంసాంగ్‌లో శ్రియ

యంగ్ హీరోల దగ్గర నుంచి సీనియర్ హీరోల వరకు అందరి సరసన సినిమాలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది వయ్యారి భామ శ్రియ. ఈ ముద్దుగుమ్మ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఒకప్పుడు స్టార్ హీరోయిన్ గా రాణించింది ఈ ముద్దుగుమ్మ. తెలుగులో స్టార్ హీరోలు కూడా ఈ అమ్మడి డేట్స్ కోసం ఎదురుచూసేవారు అప్పట్లో అంత బిజీగా గడిపింది శ్రియ. తెలుగులోనే కాదు తమిళ్ లోనూ సినిమాలు చేసి మెప్పించింది. నటనతో పాటు అందంలోనూ ఈ అమ్మడు అదరగొట్టింది. ఇక ఇప్పుడు నాలుగు పదుల వయసులోనూ శ్రియ తన అందాలతో ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం శ్రియ సినిమాలకు గ్యాప్ ఇచ్చింది. అడపదడపా సినిమాల్లో నటిస్తుంది. మొన్నామధ్య ఆర్ఆర్ఆర్ సినిమాలో చిన్న రోల్ లో కనిపించింది. ఇక ఇప్పుడు భర్త కూతురితో సమయాన్ని గడుపుతుంది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ రెగ్యులర్ గా ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. హాట్ హాట్ ఫొటోలతో కుర్రాళ్లను కవ్విస్తుంది ఈ చిన్నది. ఇక ఇప్పుడు అంతగా అవకాశాలు లేక ఫ్యామిలీతో విదేశాల్లో గడుపుతోంది. ఇదిలా ఉంటే శ్రియ ఫామ్‌లో ఉన్నప్పుడు హీరోయిన్ గా చేస్తూనే స్పెషల్ సాంగ్స్ లోనూ మెరిసింది. ఇదిలా ఉంటే ఇప్పుడు మరోసారి శ్రియ స్పెషల్ సాంగ్ లో కనిపించనుంది. ఓ స్టార్ హీరో సినిమాలో ఐటెం సాంగ్ లో శ్రియ నటిస్తుందని తెలుస్తుంది. ఆ హీరో ఎవరో కాదు తమిళ్ టాప్ హీరో సూర్య. సూర్య ప్రస్తుతం కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో రెట్రో అనే సినిమాలో నటిస్తున్నాడు. ఈ సినిమా యాక్షన్ ఎంటర్టైనర్ గా తెరకెక్కుతుంది. ఈ సినిమాలో స్పెషల్ సాంగ్ లో శ్రియ నటిస్తుందని తెలుస్తుంది. ప్రేమికుల రోజు సందర్భంగా ఫిబ్రవరి 14న విడుదల చేయనున్నారని తెలుస్తుంది. త్వరలోనే దీని పై క్లారిటీ రానుంది. సంతోష్ నారాయణన్ సంగీతాన్ని అందిస్తున్న ఈ చిత్రం ఈ ఏడాది సమ్మర్ లో విడుదల కానుంది. మే నెలలో ఈ సినిమాను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

## పెళ్లి పీటలెక్కనున్న పార్వతి నాయర్



**మ**లయాళ ప్రముఖ హీరోయిన్ పార్వతి నాయర్ త్వరలోనే పెళ్లిపీటలెక్కనుంది. ఓ వ్యాపార వేత్తతో కలిసి ఆమె ఏడడుగులు నడవనుంది. చెన్నైకి చెందిన వ్యాపారవేత్త ఆశ్రిత్ అశోక్ తో ప్రేమలో ఉన్న ఆమె త్వరలోనే ఏడడుగులు వేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. అంతేకాదు తమ నిశ్చితార్థం జరిగినట్లు సోషల్ మీడియాలో ఫొటోలను కూడా షేర్ చేసింది. దీంతో కొద్ది క్షణాల్లోనే ఈ ఫొటోలు వైరల్ గా మారాయి. కుటుంబ సభ్యులతో పాటు పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు, నెటిజన్లు పార్వతి నాయర్- అశోక్ లకు అభినందనలు, శుభాకాంక్షలు తెలుపుతున్నారు. 'మైసూర్ శాండల్' సోప్ బ్రాండ్ అంబాసిడర్‌గా పార్వతి నాయర్ పేరు మార్మోగిపోయింది. ఇప్పటి వరకు సుమారు 30కి పైగా చిత్రాల్లో నటించిందీ అందాల తార. తెలుగులో న్యాచురల్ స్టార్ నాని నటించిన జెండాపై కపిరాజు సినిమాలో పార్వతి నాయర్

## రెండు సినిమాల నటనతోనే యమ క్రేజీ

**ప్ర**స్తుతం ఈ క్రేజీ హీరోయిన్ పేరు టాలీవుడ్‌లో బాగా వినిపిస్తోంది. అలాగనీ ఈ ముద్దుగుమ్మ పెద్దగా సినిమాల్లో నటించలేదు. ఇప్పటివరకు కేవలం రెండంటే రెండు సినిమాల్లో హీరోయిన్ గా యాక్ట్ చేసింది. అందులో ఒకటి యావరేజ్ కాగా మరొకటి పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ మూవీ. దీంతో ఈ అమ్మడికి సినిమా అవకాశాలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా మరో తెలుగు సినిమాలో ఈ అందాల తారకు అవకాశం దక్కించి. క సినిమాతో బ్లాక్ బస్టర్ కొట్టిన కిరణ్ అబ్బవరం నటిస్తున్న తాజా చిత్రం కే ర్యాంప్ లో ఈ ముద్దుగుమ్మకు కథానాయికగా అవకాశం లభించింది. దీంతో ఈ బ్యూటీ ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ప్రస్తుతం టాలీవుడ్ లో క్రేజీ హీరోయిన్లలో ఒకరిగా గుర్తింపు తెచ్చుకుంటోన్న ఆమె మరెవరో కాదు యుక్తి తరేజా. నాగ శౌర్య నటించిన రంగబలి మూవీతో తెలుగు సినిమాకు పరిచయమైన ఈ ముద్దుగుమ్మ మార్కో సినిమాతో పాన్ ఇండియా ఫేమస్ అయ్యింది. ఇందులో ఆమె నటనకు మంచి మార్కులు పడ్డాయి. ఇప్పుడు కిరణ్ అబ్బవరం సినిమాలోనూ కథానాయికగా అవకాశం దక్కించుకుంది. దీంతో పాటు ఓ కన్నడ సినిమాలోనూ ఈ ముద్దుగుమ్మకు హీరోయిన్ గా ఛాన్స్ దొరికింది. హరియాణాలోని ఓ మధ్య తరగతి కుటుంబంలో పుట్టింది యుక్తి తరేజా. చిన్న వయసులోనే మోడలింగ్ రంగంలోకి అడుగు పెట్టింది. 2017లో ఢిల్లీ టైమ్స్ ఫ్రెష్ ఫేస్ అందాల పోటీల్లో విజేతగా నిలిచింది. డిగ్రీ ఆఖరి సంవత్సరంలో ఎమ్ టీవీ సూపర్ మోడల్ కాంటెస్ట్ లో పాల్గొనే అవకాశం దక్కించుకుంది యుక్తి. ఎలాగైనా ఈ ప్రతిష్ఠాత్మక టైటిల్ గెలవాలనుకున్న ఈ ముద్దుగుమ్మ డిగ్రీ పరీక్షలు ఎగ్గొట్టి కాంపిటీషన్ లో పాల్గొంది. విజేతగా నిలవకపోయినా నాలుగో

